






ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్ట ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 335 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/- సోమవారం 07 జూలై 2025

RNI No: APTEL/2023/87888 Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# అండర్ వాటర్ డ్రోన్ తయారు చేసిన కర్నూలు శాస్త్రవేత్తలు సూపర్



## నీళ్లలో దేన్నైనా వెదికే సామర్థ్యం డ్రోన్ స్పెషల్

## ఈ డ్రోన్ ఇండియాలో ఒక సాంకేతిక విప్లవమే

## శ్రీశైలం డ్యామ్‌లో నీటిలోకి వెళ్లిన డ్రోన్

**కర్నూలు బ్యూరో, జూలై 7 (రిపబ్లిక్ న్యూస్):** ఇంతవరకు గాలిలో ఎగిరే డ్రోన్ లనే చూశాం. పెళ్లి ఫోటోలు తీయడం దగ్గిర నుంచి యుద్ధాల్లో బాంబులు వేసేదాకా డ్రోన్ లను ప్రయోగిస్తున్నారు. అయితే, నీళ్లలోతుల్లో, సుముద్రపు, రిజార్వాయర్ లోతుల్లో తిరిగి మూలమూలలా గాలించే డ్రోన్ ల గురించి మనం ఎపుడు వినలేదు. అది మన కళ్ల ముందుకు రాబోతున్నది. ఈ డ్రోన్ తయారయితే అది ఎన్ని విధాల ఉపయోగపడుతుందో చెప్పలేం. సముద్రాల్లో కూలిపోయినవిమాన శకలాలను కూడా వెతకవచ్చు. నదుల్లో , రిజర్వాయర్లలో పడిపోయిన వాటిని వెతక వచ్చు. నౌకల కిందలోపాలను కనిపెట్టవచ్చు. నీళ్లలోపల ఆనకట్టు లోపాలను, పరిశీలించవచ్చు. ఇలా నీళ్లమునిగివున్న ఏ నిర్మాణాన్నయినా పరిశీలించే మన సామర్థ్యం బాగా పెరుగుతుంది. ఇలాంటి అండర వాటర్ డ్రోన్ ఎక్కడ కాదు, ఆంధ్రప్రదేశ్, కర్నూలు ఉన్న ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ శాస్త్రవేత్తలు రూపొందించారు.

ఈ సంస్థకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె కృష్ణ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్ మండవ నేతృత్వంలో ఈ డ్రోన్ రూపుదిద్దుకుంది. దీని నిర్మాణానికి అయిన ఖర్చెంత తెలుసా కేవలం రు. 1 లక్ష రుపాయలే. ఈ లోకాస్ట్ డ్రోన్ ఇంకా కొన్ని ప్రయోగాలు జరుపుకుని విజయపతాకం ఎగరవేయనుంది. ఇంకా ప్రయోగాల్లోనే ఉన్నా, దీని ఖ్యాతి దేశమంతా వ్యాపించింది. ఈ అద్భుత శక్తి ఉన్న డ్రోన్ మీద అక్వాకల్చర్ వాళ్లు, జలవనరుల శాఖ వాళు ,,,ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీర్లు, పర్యావరణ సంస్థలు, విపత్తునివారణ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ డ్రోన్ చాలా శక్తివంతమయిన సెన్సర్లు, నీళ్లలోపల వీడియో తీసే సామర్థ్యం ఉన్న కెమెరాలను అమర్చారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నీటిలోకి డ్రోన్ ను నీళ్ల లోకి వదిలిన అధికారులు

ఈ అండర్ వాటర్ డ్రోన్ ప్రాథమిక రూపం పనితీరును మొదటిసారి విజయవంతంగా ప్రదర్శించారు. శ్రీశైలం, గోరకల్లు రిజర్వాయర్‌లలో ఈ డ్రోన్ పనితీరుని పరిశీలించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో గోరకల్లు రిజర్వాయర్ 40 మీటర్ల లోతుల దాకా డ్రోన్ వెళ్లగలగడమే కాదు అండర్ వాటర్ హై-రిజల్యూషన్ వీడియో ఫుటేజ్ అందించింది.శ్రీశైలం, గోరకల్లు రిజర్వాయర్‌లలో ఈ డ్రోన్ ప్రయోగం ఆశాజనకంగా సాగిందని డాక్టర్ నాయక్ చెప్పారు. డాక్టర్ కె కృష్ణ నాయక్ 'ది ఫెడరల్ ఆంధ్రప్రదేశ్' ప్రతినిధితో మాట్లాడుతూ సముద్రంలోని వార్ షిప్స్ కింది భాగంలో పరిశీలించేందుకు ఈ డ్రోన్ ను రూపొందించాలని భావించి 15 ఏళ్లుగా పరిశోధన చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ నాయక్ మొదట లో పనిచేసే వారు. ఆ తరువాత 2020లో కర్నూలు కు వచ్చారు.




## కర్నూలు ఐఐఐటీ ఎం.డీ

"మేము తయారు చేసిన ఈ శక్తివంతమైన మినీ-డ్రోన్‌లకు 100 మీటర్ల లోతుకు వెళ్లే సామర్థ్యం ఉంది. తదపరి దశలో ఈలోతుల్లోకి డ్రోన్ ను పంపించడం జరగుతుంది" అని నాయక్ వివరించారు. "ఈ టెక్నాలజీని ఇంకా అభివృద్ధి చేసేందుకు మరింత సమయం అవసరం. ఈ ప్రాజెక్ట్ అండర్ వాటర్ టెక్నాలజీలో భారతీయ సామర్థ్యం ఏమిటో ప్రపంచానికి తెలుస్తుంది" అని డాక్టర్ నాయక్ చెప్పారు. ఈ డ్రోన్ ఫీల్డ్-రెడీ సొల్యూషన్‌లను అందిస్తుంది, మానిటరింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ డ్రోన్‌కు మూడు దశల్లో పరీక్షలు జరిగాయి. ప్రాథమికంగా నీటి ట్యాంక్‌లు, కాలిబ్రేషన్ కదలిక నియంత్రణలో స్విమ్మింగ్ పరీక్షలు, ఫీల్డ్-లెవల్ డెప్లాయ్‌మెంట్ జరిగాయి. ఈ సిస్టమ్ బోర్డ్ సామర్థ్యాలు, దానిని గుర్తించడానికి మందపాటి ఉపరితలాలను, కాంక్రీట్ నీటి వనరులను పరీక్షించేందుకు పనికి వస్తాయి.

## ప్రొఫెసర్ డాక్టర్ కె.కృష్ణ నాయక్

"ప్రస్తుతం తయారు చేసిన అండర్ వాటర్ డ్రోన్ ను శ్రీశైలం రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్లలో ప్రయోగించాము. అయితే అనుకున్న స్థాయిలో రిజల్ట్ తెప్పించేందుకు మరో నెల రోజులలో మరొకసారి ప్రయోగిస్తాము," అని ఆచన చెప్పారు. తాము ప్రస్తుతం తయారు చేసిన మోడల్ లో మరికొన్నిమార్పులు చేర్పులు తీసుకువస్తామని కూడా ఆయన చెప్పారు. ఇది ఆలపాటికి పూర్తి కావలసి ఉండిందని, అయిన యోగా, సెన్సెస్ వంటి కారణాల వల్ల కాస్త ఆలస్యం అయింది. పెద్దగా ఖర్చు లేకుండా కూడా భారతీయ శాస్త్రవేత్తలు ఈ లాంటి అద్భుతాలు ఆవిష్కరించగలరనేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్ ఒక నిరదర్శనమని ఈ శాస్త్రవేత్తలు చెప్పారు. నీటి విడుదల సమయంలో శ్రీశైలం డ్యామ్ కింది భాగంలో గుంతలు పడ్డాయి. ఈ గుంతలు పూడ్చుకుంటే ప్రాజెక్టుకు డ్యామేజీ జరిగే అవకాశం ఉందని భావించిన ప్రాజెక్టు సేఫ్టీ అధికారులు వారానికి ఒక రోజు ప్రాజెక్టును పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నారు. గత నెలలో ప్రాజెక్టు సేఫ్టీ అధికారులు వచ్చిన రోజునే డ్రోన్ ను కూడా శాస్త్ర వేత్తలు ప్రవేశపెట్టడంతో డ్రోన్ ద్వారా ప్రాజెక్టు గట్టితనం గురించి పరిశీలన జరిగినట్లు మీడియాలోవూహాగానాలువచ్చాయి. దీంతో డ్రోన్ అసలు పరిశోధన చర్చ పక్కదారి పట్టిందని కృష్ణ నాయక్ అన్నారు. ఈ డ్రోన్ ను పూర్తిగా భారతీయ టెక్నాలజీతో అభివృద్ధి చేశారు.ఈ డ్రోన్ నీళ్లలోపల పనులకు సంబంధించిన సిబ్బంది లేదా ఇంజినీర్లకు బాగా ఉపయోగపడుతుంది. నీళ్ళలోతుల్లో మానవులు, సాధారణ పరికరాలు సులభంగా పరిశీలించలేని ప్రదేశాలలో దీనిని ఉపయోగించుకోవచ్చు. డ్రోన్ కు అమర్చిన సాంకేతిక సామర్థ్యం ద్వార అండర్ వాటర్ నిర్మాణాల లోపాలను సులభంగా కనుగొనేందుకు వీలవుతుంది.



పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

## ఐదేళ్లు కష్టపడ్డా.. పట్టుదలగా పనిచేశా :మంత్రి నారా లోకేశ్

**నెల్లూరు, జూలై 7, (రిపబ్లిక్ న్యూస్):** ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి వంటి వాళ్లు ఇదే పాఠశాల నుంచి వచ్చారన్నారు. మూతబడిన ఈ హైస్కూల్ను తిరిగి తెరిపించిన ఘనత మంత్రి నారాయణదే అన్నారు.



నెల్లూరులో వీఆర్ మోడల్ పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని, లైబ్రరీలో పుస్తకాలను లోకేశ్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా తీసుకొని పాఠశాల ప్రారంభానికి నారాయణ తీవ్రంగా కృషి చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు పాఠశాలను తాను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. పట్టుదల, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చున్నారు. సవాళ్లను స్వీకరించేందుకు అలవాటు పడాలని చెప్పారు. "గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడిపోయా.. కసిగా పనిచేశా. ఐదేళ్లు కష్టపడ్డా.. దాని ఫలితమే ఎప్పుడూ రాని మెజారిటీతో గెలిచా. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునేటప్పుడు.. కష్టమైన శాఖ ఎందుకు తీసుకున్నారని చాలా మంది నన్ను అడిగారు. పవిత్రమైన బాధ్యతతో స్వీకరించిన పనిని ఇష్టంగా చేస్తున్నా. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నా. యూనిఫామ్లు, మౌలిక సదుపాయాలతో పాటు అన్నింటిని మెరుగుపరిచాం. ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందిస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు. అంతకుముందు పీ4 కార్యక్రమానికి ముందుకొచ్చిన పొంగూరు శరణి, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్రెడ్డిని లోకేశ్ సత్కరించారు.

## మోహన్ బాబు పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, జూలై 7, (రిపబ్లిక్ న్యూస్):** నటుడు మంచు మోహన్ బాబు పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విలేకరి రంజిత్ పై దాడి చేసిన ఘటనలో మోహన్ బాబు పై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని ఇటీవల మోహన్ బాబు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై వాదనలు వినిపించడానికి పోలీసుల తరపు న్యాయవాది సమయం కోరడంతో.. తదుపరి విచారణను హైకోర్టు 9వ తేదీకి వాయిదా వేసింది.



## కర్నూలులో దారుణ హత్య ఘటన.. నలుగురు నిందితుల అరెస్టు

**కర్నూలు, జూలై 7, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలోని సూదిరెడ్డిపల్లిలో హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 1న నలుగురు నిందితులు కురువ శేషన్న కాలు నరికి ఊరేగించారు. అనంతరం రక్తస్రావమై బాధితుడు మృతిచెందాడు. ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. మూడు వేటకొడవళ్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

సూదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములైన కురువ పరుశురాముడు, కురువ విజయ్కుమార్, కురువ గోవింద్, కురువ బీసన్న ఈ హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ శ్రీధర్ అరెస్టు వివరాలను వెల్లడించారు. పరుశురాముడి భార్యను అవమానించడం వల్లే శేషన్నను హత్య చేసినట్లు తెలిపారు. ఒకటో తేదీన రాత్రి నిద్రలో ఉన్న శేషన్న కాలు నరికి తీసుకుని వెళ్లారని చెప్పారు. నిందితులు నరికిన కాలును ఊరిలో గ్రామస్థులకు చూపిస్తూ పోలీసు స్టేషన్లో లొంగిపోవాలని అనుకున్నారని.. కొన్ని కారణాల వల్ల ముళ్ల పొదల్లో పారేసి పారిపోయారని వివరించారు. శేషన్నకు తీవ్ర రక్తస్రావం కావడంతో మృతి చెందాడని చెప్పారు. నిందితులను వెంకయ్యపల్లె వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.



## వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం:సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 7, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయ వర్సిటీలో మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు.




"రాష్ట్ర మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టాం. పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీల్లో.. వారితో ఇందిరా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయించాం. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు ఇవ్వలేదు. రాజీవ్గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటాం" అని రేవంత్రెడ్డి తెలిపారు.

**జీవ వైవిధ్యాన్ని కాపాడాలి: కొండా సురేఖ**

జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటుందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.




printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చిరంజీవి సినిమాలో అతిథి పాత్ర.. ఎలా ఉంటుందో చెప్పిన వెంకటేశ్



స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఈ లిస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. "మాటల మాంత్రికుడు త్రివిక్రమ్తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు మరో భారీ ప్రాజెక్ట నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు. వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్టైనర్గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్ తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.

## రిషబ్ బర్త్ డే స్పెషల్.. 'కాంతార చాప్టర్ 1' కొత్త పోస్టర్ ..



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. గతంలో వచ్చిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఇది సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. నేడు రిషభ్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్ను షేర్ చేసింది."ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖాండానికి ప్రీక్వెల్ గా ఇది రానుంది. ఈ గొప్ప చిత్రం వెనక ఉన్న మార్గదర్శక శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. పురాణానికి నాంది. హృదయాన్ని కదిలించే కథకు తిరిగి మరోసారి స్వాగతం" అంటూ పోస్టర్ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా వాయిదా పడుతుందంటూ వస్తోన్న రూమర్స్కు చిత్రబృందం మరోసారి చెక్ పెట్టినట్లైంది. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. 2022లో విడుదలైన 'కాంతార సినిమాకు ప్రీక్వెల్గా ఇది సిద్ధమవుతోంది. 'కాంతార'కు ప్రీక్వెల్గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ గా ఇది సిద్ధమవుతోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషభ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో కఠిన శిక్షణ తీసుకున్నారు.

రిపబ్లిక్ సినిమా
CINEMA

## ఆ విషయంలో చాలా బాధగా ఉంది.. ఏడాదిన్నరగా ఇంటికి వెళ్లలేదు:రష్మిక



వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి రష్మిక. భాషతో సంబంధం లేకుండా స్టార్ హీరోల సరసన నటిస్తూ హిట్లను సొంతం చేసుకుంటున్నారు. కెరీర్ పరంగా సక్సెస్ చూస్తున్న ఆమె.. కుటుంబాన్ని మిస్ అవుతున్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. వారాంతపు సెలవు కోసం ఏడుస్తానని అన్నారు. అలాగే తన చెల్లిని మిస్ అవుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఎంతో బాధగా ఉందన్నారు.మీ సెలవులను ఎలా ఎంజాయ్ చేస్తారు అనే ప్రశ్నకు రష్మిక సమాధానమిచ్చారు. "నా వారాంతపు సెలవు కోసం ఏడుస్తాను. నాకు చెల్లి ఉంది. ఆమె నాకంటే 16 సంవత్సరాలు చిన్నది. ఇప్పుడు తనకు 13 ఏళ్లు. నా కెరీర్ ప్రారంభించినప్పటినుంచి సుమారు ఎనిమిదేళ్లుగా ఆమెను నేను సరిగ్గా చూసుకోలేకపోతున్నాను. గతంతో పోలిస్తే ఇప్పుడు ఈ విషయంలో చాలా బాధగా ఉంది. అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏంటంటే ఏడాదిన్నరగా నేను ఇంటికి వెళ్లలేదు. స్నేహితులను చూడలేదు. ఇంతకుముందు వాళ్లు ఎక్కడికైనా విహారయాత్రకు వెళ్తే నన్ను కూడా భాగం చేసుకునేవారు. నాకు సమయం ఉండడం లేదని ఇప్పుడు నాకు చెప్పడం కూడా మానేశారు" అని తెలిపారు. "మా అమ్మ నాకు ఎప్పుడూ ఒక విషయం చెప్పేది.. వృత్తి జీవితంలో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయాలని.. వ్యక్తిగత జీవితం బాగుండాలని కోరుకుంటే కెరీర్లో కొన్నింటిని త్యాగం చేయాలని చెప్పింది. కానీ, నేను రెండింటి కోసం కష్టపడుతున్నాను" అని రష్మిక చెప్పారు. తన సొంత ఊరును కూడా మిస్ అవుతున్నట్లు చెప్పారు. ఇక ఇటీవలే 'చావా', కుబేర'లతో హిట్లను సొంతం చేసుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు 'ది గర్ల్ఫ్రెండ్తో 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. సిద్ధమవుతున్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- ప్రపంచ చాక్లెట్ దినోత్సవం
- 1900 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు కళా వెంకటరావు జననం (మ.1959).
- 1908 : తెలుగులో తొలితరం రంగస్థల నటి, కథా రచయిత్రి కొమ్మూరి పద్మావతీదేవి జననం (మ.1970).
- 1914 : తెలుగు రంగస్థల, సినిమా నటుడు, రచయిత మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి జననం (మ.2009). (చిత్రంలో)
- 1930 : స్కాట్లాండ్ కు చెందిన వైద్యుడు, రచయిత సర్ ఆర్థర్ కోనన్ డోయల్ మరణం (జ.1859).
- 1981 : భారత్‌కు చెందిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు మహేంద్రసింగ్ ధోని జననం.
- 1985 : బోరిస్ బెకర్ అతి చిన్న వయసులో తన 17వ ఏట వింబుల్డన్ (టెన్నిసు ) లో గెలిచాడు.



ప్రపంచ చాక్లెట్ దినోత్సవం



కళా వెంకటరావు



కొమ్మూరి పద్మావతీదేవి



మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి



ఆర్థర్ కోనన్ డోయల్



మహేంద్రసింగ్ ధోని



బోరిస్ బెకర్

రిపబ్లిక్ స్పోర్ట్స్

## స్నేహితులతో ధోనీ బర్త్ డే సెలబ్రేషన్స్.. '7' షేడ్స్ వీడియో చూశారా?




ఏడు.. భారత మాజీ సారథి ఎంఎస్ ధోనీకి ఈ నెంబర్ అవినాభావ సంబంధం ఉంది. జులై 7న అతడి బర్త్డే కావడం మరో విశేషం. ధోనీ 44వ ఏడాదిలోకి అడుగుపెట్టాడు. అంతర్జాతీయ క్రికెట్కు దూరమైనప్పటికీ ఐపీఎల్ లో ఆడుతూ అభిమానులను అలరిస్తున్నాడీ 'కెప్టెన్ కూల్. అయితే, అతడి బర్త్డే అనగానే పెద్ద హంగామా ఏమీ ఉండదు. చాలా సాదాసీదాగా చేసుకోవడం ధోనీకి అలవాటు. ఈసారి కూడా స్నేహితుల సమక్షంలోనే కేక్ కట్ చేసి సెలబ్రేషన్లు చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఆ వీడియోలో ధోనీ స్లీవ్స్ బనియన్, షార్ట్తో ఉన్నాడు. స్నేహితులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు అందుకొన్నాడు.

భారత్కు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన సారథిగా నిలిచిన ధోనీ బర్త్డే సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ ఓ వీడియోను షేర్ చేసింది. యువకుడిగా ఉన్నప్పటినుంచి.. కెప్టెన్గా 2007 టీ20 ప్రపంచకప్, 2011 వరల్డ్ కప్ అందుకొనే స్థాయికి ఎదిగిన తీరును అందులో చూపించింది. 'తలా' అని ముద్దుగా పిలుచుకొనే ధోనీ 'ఏడు' రూపాలను ఇందులో చూపించడం విశేషం. బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా ధోనీ ఘనతలతో కూడిన ఫొటోను షేర్ చేసింది.

## ఫిట్‌నెస్‌జి

## 4 నెలల్లోనే 25 కిలోలు తగ్గిన ఫిట్‌నెస్ కోచ్, కేవలం కొన్ని ఫుడ్స్‌ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్లే ఈజీగా తగ్గారట, అవేంటంటే

బరువు తగ్గడం గురించి చాలానే ప్రయత్నాలు చేసి విసిగిపోయిన వారు షార్ట్ కట్స్ కోసం వెతుకుతారు. అయితే, అందరికీ అన్నీ సూట్ కావు. కానీ, కొంతమంది ఎక్స్‌పర్ట్స్ షేర్ చేసే టిప్స్ చాలా వరకూ బరువుని తగ్గిస్తాయి. అలాంటి కొన్ని ఫుడ్స్ గురించి తెలుసుకోండి.

సరైన విధంగా డైట్ ఫాలో అయి మంచి ఫుడ్స్‌ని తీసుకుంటే బరువు తగ్గడం సులభమే అవుతుంది. దీనికోసం ఏవేవో మాస్టర్ ప్లాన్స్ అవసరం లేదు. ప్రస్తుతం చాలా మంది ఫేస్ చేసే ప్రాబ్లమ్ ఓవర్ వెయిట్. దీనిని తగ్గించుకునేందుకు షార్ట్ కట్స్ బదులు సరైన డైట్, సరైన ఫుడ్స్ తీసుకోవాలి. దీని వల్లే వెయిట్ లాస్ అవ్వడం ఈజీ అవుతుంది. ఇందులో భాగంగానే ఓ ఫిట్‌నెస్ కోచ్ కేవలం 4 నెలల్లోనే సరైన ఫుడ్స్ తీసుకుని 25 కిలోల వరకూ తగ్గినట్లుగా చెబుతున్నారు. ఆమె చెప్పిన ఫుడ్స్ ఏంటి.. వీటి వల్ల తాను ఎలా బరువు తగ్గిందో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసుకుంటున్నారు. మరి ఆ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.



### బ్రేక్‌ఫాస్ట్‌లో



బ్రేక్‌ఫాస్ట్‌లో ఉడికించిన గుడ్లతో పాటు అవకాడో తీసుకోవచ్చు. అలానే గ్రీన్ టీ కూడా తీసుకుంటే ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్ అందుతుంది. దీంతో పాటు ఈ ఫుడ్ మీ కడుపుని నిండుగా ఉంచి హెల్దీగా మారుస్తుంది. గుడ్లలో కొద్దిగా మిరియాల పొడి కలిపితే అదనపు రుచిగా ఉంటుంది.స్క్రాంబుల్డ్ ఎగ్స్, వెజిటేబుల్స్, 1 టిన్ సార్డైన్, గ్రీన్ టీ ఇది ఈజీయెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ ఆప్షన్. కూరగాయలు ఎక్కువ మొత్తంలో తీసుకోవచ్చు. దీంతో కడుపు నిండుగా ఉంటుంది. కూరగాయల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని తక్కువ నూనెతో ఫ్రై చేయండి. ఎగ్ స్క్రాంబుల్, సార్డైన్‌లో మీకు నచ్చినది తీసుకోవచ్చు. దీంతో పాటు గ్రీన్ టీ కూడా తీసుకోవచ్చు.

### యోగర్ట్ బౌల్



గ్రీక్ యోగర్ట్‌లో ఆపిల్స్, పల్లీలు, ద్రాక్షల్ని యాడ్ చేయాలి. వీటిని మీరు స్నాక్ టైమ్‌లో తీసుకోవచ్చు. దీంతో ఇది మీకు కడుపు నిండుగా ఉంచడమే కాకుండా చక్కగా జీర్ణమవ్వడానికి హెల్ప్ చేస్తుంది.

### ఫిష్ పెప్పర్ సూప్, పచ్చి అరటి



ప్రోటీన్స్ పుష్కలంగా, ఫైబర్ ఎక్కువగా ఉండడమే కాకుండా, చక్కెర తక్కువగా ఉండే ఈ కాంబినేషన్ మీ వెయిట్‌లాస్ జర్నీకి చాలా బాగా హెల్ప్ చేస్తుంది. దీనిని మీరు లంచ్‌లో తీసుకోవచ్చు. దీని వల్ల కడుపు నిండుగా ఉంటుంది. చేపలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. దీంతోపాటు గుండెకి కూడా మేలు జరుగుతుంది.

### మటన్, పెప్పర్ సూప్




పెప్పర్ సూప్‌లో కేలరీలు ఉండవు. మటన్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. పెప్పర్ సూప్‌లో ఉండే క్యాప్సికమ్ జీవక్రియని స్పీడప్ చేస్తుంది. దీంతో ఈజీగా బరువు తగ్గుతారు. అయితే, మోతాదులోనే తీసుకోవాలని గుర్తుంచుకోండి. లేదంటే చాలా సమస్యలొస్తాయని గుర్తుపెట్టుకోండి.

### ఓట్స్ స్వాలో, మెలన్ సూప్



ఓట్స్ స్వాలో.. ఇదేదో బ్రహ్మ పదార్థం అనుకోవద్దు. దీనికోసం ఓట్స్‌ని పిండిలా చేసి నీటిని మరిగించి అందులో ఓట్స్ పిండిని వేసి ముద్దలా అయ్యేవరకూ కలుపుతూ ఉండాలి. చూడ్డానికి రాగి ముద్దలా ఉంటుంది. అలానే చేయాలి కూడా. లేదంటే మరో పద్ధతిలో ఓట్స్‌లో నీటిని వేసి మిక్సీ పట్టి జ్యూస్‌లా చేసి దీనిని పాన్‌లో వేసి ఉడికించి ముద్దలా చేయాలి. దీనిని మెలన్ సూప్‌తో కలిపి తీసుకోవాలి. మెలన్ సీడ్స్‌లో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో వీటిని తీసుకోవడం వల్ల చాలా సేపటి వరకూ కడుపు నిండినట్లుగా ఉంటుంది. మీకు నచ్చితే రొయ్యలు, జంతు ఆధారిత ప్రోటీన్ కూడా తీసుకోవచ్చు. దీనిని లంచ్, బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకుంటే మంచిది.

### ఓట్స్, ఉడికించిన గుడ్లు



ఇది మరో పవర్ ఫుల్ కాంబో దీనిని ఫస్ట్ ఫుడ్‌గా తీసుకుంటే చాలా మంచిది. దీంతో మీ రోజుని స్టార్ట్ చేయండి. ఈ ఫుడ్‌లో లో కేలరీలు ఉంటాయి. రోజంతా ఎక్కువగా స్నాక్స్ తినడం, అతిగా తినడాన్ని తగ్గించుకోవచ్చు.

ఇలా రెగ్యులర్‌గా తినడం వల్ల ఫిట్నెస్ కోచ్ 4 నెలల్లోనే 25 కిలోలు తగ్గినట్లుగా చెబుతున్నారు. మరి బరువు తగ్గాలనుకునేవారు ఈ ఫుడ్స్‌ని మీరు యాడ్ చేసుకోండి.



**గమనిక:**
నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.